జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు : 14





2 లో..

ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మునగాల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి): - మునగాల మండల కేంద్రంలో తోపాటు కలుకోవా గ్రామంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను సమ



గ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటింగ్ విధానం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

## చరిత్ర, ప్రకృతి అద్భుతాల నిదర్శనం సాగరం

బుద్ధుని ప్రశాంతతకు నిలయం బుద్ధవనం
కృష్ణా నదిపై లాంచి విహారం
చరిత్రకు సాక్ష్యం గా అణుపు
ప్రకృతి సౌందర్యం ఎత్తిపోతల జలపాతం
ఆధునిక వైభవం జల విద్యుత్ కేంద్రం
ఏక కాలంలో విభిన్న అనుభూతులను పంచనున్న నాగార్జునసాగర్ పర్యాటకం



4 లో..



అద్భుతా నిలయం కృష్ణా నది ఒడ్డున విరాజిల్లుతున్న ఈ ప్రాంతంలో పర్యాటకానికి పెద్ద పీట.

నాగార్జునసాగర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) నాగార్జునసాగర్ కేవలం నీటి పారుదల ప్రాజెక్టుగా మాత్రమే కాక, చరిత్ర, ప్రకృతి, మానవ కలిగిన అద్భుత సమ్మేళనంగా వెలుగొందుతోంది, కృష్ణా నది ప్రాంతంలో చూపిన అపూర్వమైన సహకారం వలన, ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. కేవలం ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు మాత్రమే కాదు,ఇది అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, ఘనమైన బౌద్ధ చరిత్రలకు

## పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీల కురాలు కొర్ర లక్ష్మి,
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలోని ఒక బూతులో ఎక్కువ మంది ఓటర్లు ఉండడంపై ప్రిసైడింగ్ అధికారిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం
పి ఓ సంధ్యకు షోకజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్
ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



2

## ఏపీ ఆర్ జె సి గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్,ఉన్నత అధికారుల బృందం



8 లో..

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు

**88.74 శాతం పోలైన ఓట్లు**

**పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్,జిల్లా కలెక్టర్ ఎస్పీలు**

మిర్యాలగూడ, డిసెంబర్ 14,( ప్రజాజ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్లో ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. డివిజన్లోని 10 మండలాలలో 2,99,576 మంది ఓటర్లు ఉండగా,2,65,852 ఓట్లు పోలయ్యాయి.మొత్తంగా 88.74 శాతం ఓట్లు పోలైనట్టు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అడవిదేవులపల్లి మొత్తం ఓటర్లు 13,915 మంది ఉండగా 12,687 ఓట్లు పోలయ్యాయి 91.17 శాతం వోటింగ్ నమోదయింది. అనుముల మండలంలో 20,349 మంది ఓటర్లు ఉండగా 18,587 ఓట్లు పోలై 91.34 శాతం ఓటింగ్ నమోదయ్యింది. దామరచర్ల లో మొత్తం ఓటర్లు 40,314 మంది ఉండగా 35,898 ఓట్లు పోలై 89.05 శాతం ఓటింగ్ నమోదయింది. మాడుగుల పల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,212 మంది ఉండగా 22,357 ఓట్లు పోలై 92.34 శాతం ఓటింగ్ నమోదయింది. మిర్యాలగూడ మండలంలో మొత్తం ఓటర్లు 53,537 మంది ఉండగా 45,501 ఓట్లు పోలుకాగా,85.79 శాతం ఓటింగ్ నమోదయింది. నిడమానూరు మండలంలో మొత్తం ఓటర్లు 36,094 మంది ఉండగా 32,075 ఓట్లు పోలై 88.87 శాతం ఓటింగ్ నమోదయింది. పెద్దవూర మండలంలో మొత్తం ఓటర్లు 32,742 మంది ఉండగా 28,496 ఓట్లు పోలై 87.03 శాతం బోటింగ్ నమోదయింది. త్రిపురారం మండలంలో మొత్తం ఓటర్లు 31,763 మంది ఉండగా 28,496 ఓట్లు పోలై 88.54 శాతం ఓటింగ్ నమోదయింది. తిరుమలగిరి సాగర్ మండలంలో మొత్తం ఓటర్లు 26,082 మంది ఉండగా 23,276 ఓట్లు పోలుకాగా 89.24 శాతం ఓటింగ్ నమోదయింది. వేములపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 20,568 మంది ఉండగా 18,424 ఓట్లు పోలై 89.58 శాతం ఓటింగ్ నమోదయింది. డివిజన్ వ్యాప్తంగా మొత్తంగా 88.74 శాతం ఓటింగ్ నమోదయింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగులు వృద్ధులు సైతం వీల్ చైర్లపై వచ్చి తమ ఓటును వినియోగించుకొని స్ఫూర్తిని చాటారు.

**అధికారుల పరిశీలన:-**

మిర్యాలగూడ డివిజన్లో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పరిశీలించారు. ఓటింగ్ సరళి, అధికారుల పనితీరు క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు ఓటర్లతో ముచ్చటించారు. ఓటుకు వచ్చేటప్పుడు గుర్తింపు కార్డుల ఆవశ్యకతను వివరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన దామరచర్ల స్టేజ్ టు ఆర్ వో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆమెకు షోకాజ్ నోటీస్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సబ్ డివిజన్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మొత్తానికి మిర్యాలగూడ డివిజన్లో రెండో విడత పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిపోగా కౌంటింగ్ కొనసాగుతుంది.



# పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీల కురాలు కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలోని ఒక బూతులో ఎక్కువ మంది ఓటర్లు ఉండడంపై ప్రిసైడింగ్ అధికారిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**

**పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం**

**పి ఓ సంధ్యకు షోకజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి ):**

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మితో కలిసి మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, ఓటు వేసేందుకు గుర్తింపుగా తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఒక పోలింగ్ బూతు లో పోలింగ్ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పరిమితికి మించి ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఉండడం పట్ల ప్రిసైడింగ్ అధికారి పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ప్రిసైడింగ్ అధికారి, స్కూల్ అసిస్టెంట్ సంధ్య కు షోకాజ్ నోటీస్ జారిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతిరోజూ టేలికాన్ఫెరెన్సు తో పాటు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్ ఓలు అత్యవసరమై బయటికి వెళ్ళవలసి వస్తే తప్పనిసరిగా ఒక గజిటెడ్ ఆఫీసర్ కు స్టాట్యూటరీ మెటీరియల్ అప్పగించి వెళ్ళాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలైన బాలెట్స్ తో పాటు, ఎన్నికల సామాగ్రి వచ్చిన తర్వాత దగ్గరలోని ఎస్టిఓలో భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వార్డులకు పోలింగ్ జరుగుతున్నదని, ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతున్నదని, ఉదయం 11 గంటల వరకు 32 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. దామరచర్ల మండలం పెద్ద మండలం అయినందున కౌంటింగ్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని, ఫలితాల ప్రకటనలో ఎలాంటి



జాప్యం చేయవద్దని ఈ సందర్భంగా ఆమె స్టేజ్ టు రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంతకుముందు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఎన్నికల పరిశీలకురాలు,జిల్లా కలెక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తో పాటు, డిపిఓ వెంకయ్య, దామరచర్ల ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# బస్సులో పంచాయతీ పెట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

గతంలో బస్సులో మహిళలు నిలబడితే వారిని గౌరవించి పురుషులు బస్సు సీట్లు మహిళల కోసం ఇచ్చి కూర్చమని చెప్పేవారు ఇప్పుడు మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి బస్సులో మహిళలకు పురుషులకు పంచాయతీ పెట్టించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందపల్లి , వరుటూరు, గ్రామాలలో సర్పంచ్ల స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు హాజరై మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసింది మాజీ సీఎం కేసీఆర్





అన్నారు. రైతుబంధు రెండుసార్లు ఎగనం పెట్టారని అన్నారు. రైతులకు కరెంటు కోతా వచ్చిందన్నారు. రాత్రి 11 గంటలకు త్రీ ఫేస్ కరెంటు రావాలి కానీ రాత్రి నాలుగు గంటలకు వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటీ కోత లేదన్నారు. ఎరువులు ఇవ్వడానికి రైతులను నాన్న ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదనతో రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పార్టీ అన్నారు. చందపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కడిగళ్ల నర్సింలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. వరుటూరు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుదగాని వరలక్ష్మి మహిళలకు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరి శంకర్ గౌడ్, మండపేట అధ్యక్షుడు అదేవిధంగా బోట్ల యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు దేవరకద్ర శ్రీనివాసచారి, సుధా గాని శ్రీనివాస్, కృష్ణ, రామకృష్ణారెడ్డి ,నాగరాజు నర్సిరెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ కి ఘన సన్మానం

ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన దంతూరి స్వామి ఉప సర్పంచి అయినా సందర్భంగా మిత్రులు గ్రామ ప్రజలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చందు, పేరపు స్వామి, కొరుటూరి ఉపేందర్ పల్లె బాలరాజు సిద్ధులు రవి మహేందర్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అఖండ2సినిమాకు అడ్డగోలు రేట్లు పెంచిన థియేటర్ యాజమాన్యం

**టికెట్లకు బదులు తెల్లచీటీ మీద రాసిచ్చిన మనోజ్ టాకీస్ టికెట్ కౌంటర్..**

**టికెట్ల రేట్లు అదనంగా పెంచడంతో మధ్యతరగతి, సామాన్య మానవులకు ఇబ్బందులు..**

**మేనేజర్ ను వివరణ కోరగా మేము ఇలాగే చేస్తాముఅంటున్నాడు...**

**ఎంతోమంది న్యూస్ పేపరోళ్లను చూసామని సమాధానం ఇస్తున్నాడు..**

**థియేటర్ క్యాంటీన్ లో స్నాక్స్ అధిక రేట్లతో సినిమా అభిమానుల జేబులకు చిల్లు...**

**పట్టించుకోని సంబంధిత అధికారులు..**

**దేవరకొండ,డిసెంబర్ 14(ప్రజా జ్యోతి)**

సినిమా అనేది వినోదం కోసం మానసిక ఉల్లాసం కోసం ఉండాలి కానీ సగటు మనిషి జేబులకు చిల్లులు పడేలా ఉండకూడదని మధ్య తరగతి కుటుంబం మొత్తం సినిమాకి వెళ్లి చూడాలంటే అధికంగా పెంచిన టికెట్ల రేట్లు, క్యాంటీన్లో స్నాక్స్ రేట్స్ లతో ఆర్థికంగా భారం పడుతుందని సినిమా అభిమానులు అంటున్నారు దేవరకొండ పట్టణంలోని ఏషియన్ మూవీస్ వారి మనోజ్ టాకీస్ లో ఇటీవల విడుదలైన అఖండ 2 మూవీకి వచ్చిన ప్రేక్షకులకు టికెట్ రేట్లను అధికంగా పెంచి ప్రేక్షకుల కు ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. అంతేకాకుండా కొన్ని సమయాల్లో టికెట్లకు బదులు టికెట్స్ ఇవ్వకుండా తెల్లచీటీ మీద టికెట్ల రేట్లు డబ్బులు సీట్ నెంబర్లు రాసిస్తున్నారని అన్నారు. ఇలా చేస్తే ఏషియన్ మూవీ సంస్థకు, డిస్ట్రిబ్యూటర్ కు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. ఇక కొత్త సినిమా వచ్చిందంటే టికెట్ల రేట్లు అడ్డగోలుగా పెంచి ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయని, ఇంత కు ముందు 110 రూపాయలు ఉన్న టికెట్ను 225 రూపాయలకు ,80 రూపాయలు ఉన్న టికెట్ను 175 రూపాయలకు పెంచి సినిమా ప్రేక్షకుల డబ్బులను దోచుకుంటున్నారని వాపోతున్నారు.

**మనోజ్ థియేటర్ క్యాంటీన్లో అధిక ధరలతో స్నాక్స్...**

ఇక థియేటర్ క్యాంటీన్లో స్నాక్స్ రేట్లను అడ్డగోలుగా పెంచి అమ్మడంతో ఇబ్బందిగా ఉందని సినిమా ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. బయట ఇరవై రూపాయలకు దొరికే పాప్కార్న్ క్యాంటీన్లో 50 రూపాయలకు అమ్ముతున్నారని, సమోసాలు, కూల్ డ్రింక్స్, మరియు వాటర్ బాటిల్స్ అధిక ధరలకు అమ్ముతుండడంతో సినిమా ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయనే చెప్పాలి.. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి థియేటర్లో జరిగే మోసాలను



పరిశీలించి సినిమా అభిమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**మా ఇష్టం వచ్చినట్లు. చేస్తామంటున్న మనోజ్ టాకీస్ మేనేజర్....**

టికెట్ల అధిక రేట్ల విషయంపై , టికెట్లకు బదులు తెల్ల చీటీలపై రాసి ఇవ్వడం ఏంటి అని క్రైమ్ మిర్రర్ పత్రిక విలేకరి వివరణ అడగగా మనోజ్ టాకీస్ మేనేజర్ చాలా దురుసుగా సమాధానం ఇచ్చి మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము ఇప్పటివరకు చాలామంది న్యూస్ పేపర్ వాళ్ళను చూసాము మీ ఇష్టం వచ్చినట్లు రాసుకోండి అని సమాధానం ఇస్తున్నాడు. సినిమాకి ప్రేక్షకులు వస్తేనే థియేటర్ నడుస్తుందని విషయం మరిచి సినిమా అభిమానుల కోసం పనిచేయాల్సిన మేనేజర్ ఇలా మాట్లాడడం సబబు కాదని సినీ అభిమానులు అంటున్నారు.

# అయ్యా.. అమ్మ.. మీ ఓటు నాకే"

**ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు అభ్యర్థి రావుల హరిత దేవి**

గుండాల, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి రావుల హరిత దేవి ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్నారు. "అయ్యా.. అమ్మ.. మీ ఓటు నాకే" అంటూ ఓటర్లను ఆకట్టుకుంటూ ఆదివారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతుదారులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. పేదింటి ఆడపడుచుల పెళ్లికి పట్టుచీరతో పాటు రూ. 2,016 నగదు సహాయం అందిస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాన పండుగకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని, ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేపడతానని వెల్లడించారు. నల్లకుంట కట్ట నుండి



జానకిపురం వాగు వరకు మట్టిబాట నిర్మాణం చేయిస్తానని, ముస్లిం సోదరులకు మసీదు రిజిస్ట్రేషన్ చేయించి కబ్రిస్తాన్‌కు హద్దులు వేయిస్తానని చెప్పారు. అదేవిధంగా ఎస్సీ ముత్యాలమ్మ గుడి ప్రతిష్ఠాపనతో పాటు కొత్త గుడి నిర్మాణం చేపడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వందలాది మంది మద్దతుదారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తనకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రావుల హరిత దేవి ప్రజలను కోరారు.



# చరిత్ర, ప్రకృతి అద్భుతాల నిదర్శనం సాగరం

**బుద్ధుని ప్రశాంతతకు నిలయం బుద్ధవనం**

**కృష్ణా నదిపై లాంచి విహారం**

**చరిత్రకు సాక్ష్యం గా అణుపు**

**ప్రకృతి సౌందర్యం ఎత్తిపోతల జలపాతం**

**ఆధునిక వైభవం జల విద్యుత్ కేంద్రం**

**ఏక కాలంలో విభిన్న అనుభూతులను పంచనున్న**

**నాగార్జునసాగర్ పర్యాటకం**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**



నాగార్జునసాగర్ కేవలం నీటి పారుదల ప్రాజెక్టుగా మాత్రమే కాక,



చరిత్ర, ప్రకృతి, మానవ కలిగిన అద్భుత సమ్మేళనంగా వెలుగొందుతోంది, కృష్ణా నది ప్రాంతంలో చూపిన అపూర్వమైన సహకారం వలన, ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. కేవలం ఒక బహుళార్ధసాధక ప్రాజెక్టు మాత్రమే కాదు,ఇది అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, ఘనమైన బౌద్ధ చరిత్రలకు అద్భుతా నిలయం కృష్ణా నది ఒడ్డున విరాజిల్లుతున్న ఈ ప్రాంతంలో పర్యాటకానికి పెద్ద పీట.

### నాగార్జున కొండ

2వ శతాబ్దానికి చెందిన ఆచార్య నాగార్జునుడు పేరు పెట్టారు. ఆయన ఈ కొండపైనే ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, బౌద్ధ ధర్మాన్ని బోధించారని చరిత్ర చెబుతోంది నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం కారణంగా ఈ చారిత్రక ప్రదేశం నీట మునిగింది. విలువైన పురావస్తు సంపదను కాపాడటం కోసం,ఆ ప్రదేశంలోని నిర్మాణాలు మరియు శిల్పాలను వెలికితీసి, కృష్ణా నది మధ్యలో ఎత్తైన ప్రాంతంలో ఏర్పాటు చేసినది నాగార్జున కొండ.

### కృష్ణా నదిలో ఉల్లాసభరిత లాంచీ

చారిత్రక ద్వీపం వైపు నాగార్జునసాగర్ జలాశయం లో లాంచీ ప్రయాణం పర్యాటకులకు ప్రధాన ఆకర్షణ.కృష్ణా నది సృష్టించిన నీలి జలాల విస్తృతిలో పయనించడం ఒక అనిర్వచనీయమైన అనుభూతి. ఈ లాంచీలు ప్రయాణీకులను ప్రాజెక్టు నిర్మాణానికి ముందు బౌద్ధ సంస్కృతికి కేంద్రంగా విరజల్లిన నాగార్జునకొండ ద్వీపానికి తీసుకువెళ్తాయి

జలాశయం మధ్యలో ఉన్న కొండలు, దట్టమైన నల్లమల అడవుల పచ్చదనాన్ని, నీటిపై సూర్యాస్తమయాన్ని వీక్షించడం అద్భుతం.... ఈ ప్రశాంతమైన ప్రయాణం ద్వారానే చారిత్రక బౌద్ధ శిథిలాలున్న మ్యూజియాన్ని చేరుకోవడం విశేషం..... కృష్ణా కృష్ణా నదిపై లాంచీ ప్రయాణం ఒక మరపురాని అనుభూతి, జలాశయం మధ్యలో ప్రయాణిస్తూ, అద్భుతమైన నల్లమల అడవుల పచ్చదనాన్ని,నీలి జలాల శోభను వీక్షించవచ్చు....

### బుద్ధవనం......

జీవం పోసుకుంటున్న ఆచార్య నాగార్జునుడి జ్ఞానం సాగర్ ప్రాజెక్టుకు దగ్గరగా కృష్ణా నది ఒడ్డున దాదాపు 274 ఎకరాల్లో విస్తరించిన బుద్ధవనం ఒక నవ ఆధ్యాత్మిక క్షేత్రం. బౌద్ధమత చరిత్రను,సిద్ధాంతాలను వివరించే ప్రధాన విభాగాలు ఇక్కడ ఉన్నాయి మహా స్థూపం, ఆచార్య నాగార్జున సెంటర్ బుద్ధచరిత వనం, జాతక వనం,కృష్ణా రివర్ వ్యూ పార్కు బుద్ధ వనంకు ముఖ్య ఆకర్షణ, ఇక్కడ నిర్మించిన మహాస్థూపం, ప్రాచీన అమరావతి శైలిని ప్రతిబింబిస్తూ ప్రపంచంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల అవశేషాన కూడిన ప్రదర్శనశాలను కలిగి ఉంది....

ఎత్తిపోతల జలపాతం

### ప్రకృతి శోభను కురిపించే పాలధార

నాగార్జునసాగర్ నుంచి సుమారు 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎత్తిపోతల జలపాతం ఒక అద్భుతమైన సహజ దృశ్యం, చంద్రవంక నది, దాదాపు 70 అడుగుల ఎత్తు నుండి మూడు పాయలుగా కిందకు దూకుతూ,కృష్ణా నదిలో కలుస్తుంది. ఆ దృశ్యం కళ్ళకు పండుగలా అనిపిస్తుంది.......జలపాతం చుట్టూ ఉన్న దట్టమైన పచ్చదనం, లోయలు పర్యాటకులకు ప్రశాంతతను అందిస్తాయి. జలపాతం కింద సహజసిద్ధంగా ఏర్పడిన మొసళ్ల పెంపక కేంద్రం కూడా ఉంది, ఇది అదనపు ఆకర్షణ.

అణుపు


### చరిత్రను నిలిపిన పున సృష్టి కేంద్రం

ప్రాజెక్టు వెనుక భాగంలో ఉన్న ఈ ప్రాంతం, బౌద్ధ చరిత్రకు నిదర్శనం,సాగర్ డ్యామ్ నిర్మాణంతో మునిగిపోయిన ప్రాచీన బౌద్ధ విహారాలు, నాగార్జున యూనివర్శిటీ నిర్మాణ శైలిని, వాటి యథాస్థితిని గుర్తు చేస్తూ పునర్నిర్మించారు, పున సృష్టించిన విహారాలు..... నాగార్జునసాగర్ ప్రాజెక్టు మానవ ప్రయత్నానికి ఒక మైలురాయి

నాగార్జునసాగర్ డ్యామ్ కేవలం నీటి రిజర్వాయర్ కాదు, ఇదిస్వాతంత్ర్యా భారత్ సాధించిన గొప్ప ఇంజనీరింగ్ విజయాలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద రాతి–కాంక్రీటు కట్టడాలలో ఒకటి రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీరు తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది, డ్యామ్ పై నుండి జలాశయాన్ని, దిగువన కృష్ణా నది ప్రవాహాన్ని వీక్షించడం అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది వరద నీటిని విడుదల చేసినప్పుడు, గేట్ల నుండి నీరు పడే దృశ్యం అద్భుతాన్ని తలపిస్తుంది.

### ప్రాజెక్ట్ జలవిద్యుత్ కేంద్రం.....

శక్తికి నిలువెత్తు నిదర్శనం సాగర్ ప్రాజెక్టు కేవలం నీటి పారుదలకు మాత్రమే కాక, రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది ముఖ్యంగా నాగార్జున సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ఒకటిఇది విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. జలాశయం నుంచి వేగంగా వచ్చే నీటిని ఉపయోగించి, ఇక్కడ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు.ప్రాజెక్టులో కుడి కాలువవద్ద కూడా మరొక విద్యుత్ కేంద్రం ఉంది. ఈ కేంద్రాలు రాష్ట్ర పారిశ్రామిక, గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ సేవలను, అందిస్తున్నాయి



నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో చరిత్ర, కలిగిన ప్రకృతి, అద్భుతాలను దర్శించు కునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ప్రదేశం ప్రతి ఒక్క పర్యాటకులు పర్యటించడానికి అరుదైన ప్రాంతాలు తప్పక సందర్శించదగిన గమ్యస్థానం ఇక్కడ ఉంది నాగార్జునసాగర్ ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం.

---

# సుంకిశాల ఉప సర్పంచ్ గా మద్ది రజిత వెంకటేష్



నాంపల్లి,డిసెంబర్,14(ప్రజాజ్యోతి):మండలంలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుంకిశాల గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం కొలువుదీరిన సందర్భంగా సుంకిశాల ఉప సర్పంచ్ గా 5వ వార్డు సభ్యులు మద్ది రజిత వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమెను వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించినారు. అనంతరం వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించిన స్థానిక సర్పంచ్ కలకొండ దుర్గయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సుంకిశాల గ్రామాభివృద్ధికి ఎళ్ల వేళలా కృషి చేస్తానని తెలిపారు. రజిత వెంకటేష్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## జనగాం గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే.. జనగాం లో బ్యాంకు, పత్తి కంపెనీ, వృత్తి నైపుణ్యం, ఆస్పత్రి, అంబులెన్స్, కుటీర పరిశ్రమ ఏర్పాటు చేస్తా

**ప్రచారంలో దూసుకుపోతున్న జనగాం బిఆర్ఎస్ అభ్యర్థి**

**బెల్లంకొండ నరసింహ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెల్లంకొండ నరసింహ గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ప్రజలకు సౌకర్యం కోసం ఐదు హామీలను అమలు చేస్తారని వివరిస్తూ ఓట్లు వేయాలని ప్రజలను కోరుతున్నారు. జనగామ గ్రామంలో ప్రజలు బ్యాంకు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో ఒక బ్యాంకును ఏర్పాటు చేస్తానని వివరిస్తున్నారు. రైతులు పండించిన పత్తి పంటను దళారులకు అమ్ముకుంటున్నారని, పత్తి కంపెనీ లేక రైతులు ఇబ్బంది పడుతున్నందున రైతుల కోసం పత్తి కంపెనీ చేస్తానన్నారు. యువతి యువకుల కోసం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం, ప్రజలందరి వైద్యం కోసం ప్రాథమిక ఆసుపత్రి, అంబులెన్స్ సౌకర్యం, నిరుద్యోగుల కోసం కుటీర పరిశ్రమలు వంటి వాటిని ఏర్పాటు చేయిస్తానని బెల్లంకొండ నరసింహ గౌడ్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పనులతో పాటు అదనంగా ప్రజల కోసం ఐదు హామీలను అమలు చేస్తానని హామీ ఇస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.



గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వివరించారు. గ్రామానికి ఎప్పటినుంచో సేవలు చేస్తూ వస్తున్న బెల్లంకొండ నరసింహ గౌడ్ ను ప్రజలు ఆదరిస్తున్నారని, ఒకసారి సర్పంచ్ గా ఎన్నుకోవాలని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలను కోరుతున్నారు.

# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం**

**మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గెలిపించండి**

**కాంగ్రెస్ పార్టీ మైనంపల్లి సర్పంచ్ అభ్యర్థి కొర్ర రామ్ సింగ్ నాయక్**

**దేవరకొండ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి )**



ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమం వంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ ఎంతోమందికి న్యాయం చేసుకుంటూ వస్తున్న మైనంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొర్ర రామ్ సింగ్ నాయక్ ప్రజలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ మీ అమూల్యమైన ఓటుని ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి ప్రథమ కర్తవ్యం గా భావించి గ్రామం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కావాల్సిన, రావాలిసినా పనులన్నీ కూడా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించానాని తెలిపారు మైనంపల్లి గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు.

## నార్కట్ పల్లి గ్రామసర్పంచ్ గా గెలుపొందిన భరత్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోప్రత్యేకపూజలు

నార డిసెంబర్ 14( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి గ్రామ పంచాయతీఎన్నికల్లో సర్పంచ్ భారీ మెజార్టీతో గెలుపొందిన జేరిపోతుల భారత్ గౌడ్ నార్కట్ పల్లిలో స్ఫూర్తి కాలేజి దగ్గర గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయ వ్యవస్థాకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులుఅర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహ చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ.కాశీ విశ్వేశ్వర స్వామి.కాళి మాత.ఆంజనేయ స్వామి. కాళభైరవ విగ్రహాలకు.అభిషేకాలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఉన్న సిసి రోడ్ల, మరియ డ్రైనేజి, మురుగు కాలువ పనులను వెంటనే చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలోసహాయ అర్చకులు మణికంఠ చార్యులు,విక్రమ శర్మ,నవీన్ శర్మ,వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను యాదవ్,వడ్డెగొని రామలింగం గౌడ్ రమ్య,దంపతులు గురిజ రామ చంద్రులు,క్రాంతి,బండారు గణేష్,ఉపేందర్,మహేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేటి విత్తనమే..రేపటి మహా వృక్షం

**పర్యావరణ పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలి**

**- పర్యావరణవేత్త దుష్చర్ల సత్యనారాయణ**

**మిర్యాలగూడ, డిసెంబర్ 14,( ప్రజాజ్యోతి ):**



పర్యావరణ పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని, నేడు నాటే విత్తనమే పెరిగి మహా వృక్షం అవుతుందని ప్రముఖ పర్యావరణ వేత్త, జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు అవిరెండ్ల సందీప్ కుమార్ మిత్ర బృందం పలు ప్రాంతాల్లో సేకరించిన చింతా, పొగడ విత్తనాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని విధ్వంసం చేస్తే పర్యావరణం క్షీణించి అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడి ప్రకృతి విపత్తులు ఏర్పడతాయన్నారు. జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడకుండా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం బాధ్యతగా పాటుపడాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు తాను చేసిన కృషిని వారికి వివరించారు. తన సంకల్పంతో ఒక అడవిని సృష్టించిన విధానాన్ని తెలిపారు. సేకరించి తీసుకొచ్చిన విత్తనాలను తాను సృష్టించిన అడవి తోపాటు శ్రీశైలం, కొత్తగూడెం అడవుల్లో చల్లుతానన్నారు. ఆ కార్యక్రమానికి రావలసిందిగా యువతను ఆహ్వానించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దైద శ్రీనివాస్, కందిగంటి విష్ణు, దైద సాయినాథ్, పవన్, ఊదరి వెంకటేష్ తదితరులున్నారు.

# తపాలా సేవలో ఉద్యోగం వదులుకొని సర్పంచిగా కందగట్ల రజని

నార్కట్ పల్లి, డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి ): తపాల సేవలో ఉద్యోగం వదులుకొని ఓ మహిళ ఉద్యోగురాలు సర్పంచిగా ఎన్నికయింది. తమ సమీప అభ్యర్థి 712 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. దాదాపుగా 32 ఏళ్ల పాటు తపాల శాఖలో జిడిఎస్ గా ఉద్యోగం చేసిన ఆమె ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో తన రెండేళ్ల సర్వీస్ వాలెంటర్ వదులుకొని రాజకీయాల్లోకి వచ్చింది. ఏకగ్రీవ సర్పంచ్ కావాల్సి ఉండగా చివరి నిమిషంలో ట్రిస్టు తో ఎన్నికలలో నిలిచింది. నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన కందగట్ల రజని యాదవ రెడ్డి డాక్ సేవక్ ఇదే గ్రామ తపాల బ్రాంచ్ పోస్టుమాస్టర్ గా ఉద్యోగం చేస్తున్నారు. రజని భర్త విశ్రాంత ఉపాధ్యాయుడు అయితే గ్రామానికి ఒక్కసారైనా సర్పంచ్ కావాలని ఆకాంక్ష ఆ కుటుంబానికి ఉంది. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడుగా ఉన్న యాదవ రెడ్డి ఉద్యోగ పదవి విరమణ ఉన్న తర్వాత రాజకీయాల వైపు ఆసక్తి చూపారు. 2018 లో ఎన్నికలు జరిగిన పోటీలలో ఓటమిపాలయ్యారు. దీంతో ప్రజల్లో సేవ చేయాలనే సంకల్పంతో సమీప అభ్యర్థి పై అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.



# కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో విస్తృత ప్రచారం

**పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం**

**గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులే గెలవాలి**

**నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి)**



గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి, గిరిజానగర్ తండా, వెంకట్ తండా, ఇద్దంపల్లి, ఎర్రగుంట పల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రచారంలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్యక్రాంతమయ్యాయని పూర్తిగా గ్రామాలను నిర్వీర్యం చేస్తూ ధనార్జన ద్యేయంగా గ్రామాలలో ఉన్న వనరులను దోచుకున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు, గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు, సన్న వడ్లకు బోనస్ అందించి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి నిధులు అందిస్తూ గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా గెలిస్తే మరింత అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో మూడు సంవత్సరాల కాలం ఉందని అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సీపీఐ రాష్ట్ర నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

-స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం మనదే

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకుల, కొండమల్లెపల్లి, కేశ్య తండా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు, నేతలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ నేతృత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి గురించి గ్రామస్తులకు వివరించి చైతన్యపరచాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం మనదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, కేసాని లింగా రెడ్డి,రమావత్ దాస్రూ నాయక్, పెద్దిశెట్టి సత్యం,ఎట్టెల్లి రాంబాబు, పిల్లి పరమేష్, నెతళ్ళ ఏల్లయ్య,కుమార్,బట్టు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం

ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను

మీ బిడ్డగా ఆశీర్వదించండి

మీ అమూల్యమైన ఓటును పుటు బాల్ గుర్తుపై వేసి గెలిపించండి

కాంగ్రెస్ పార్టీ కాసారం సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ సంజీవ



దేవరకొండ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమం, సేవ వంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ వస్తున్న కాసారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ సంజీవ ప్రజలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ మీ అమూల్యమైన ఓటుని పుట్ బాల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి ప్రథమ కర్తవ్యం గా భావించి గ్రామం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కావాల్సిన, రావాలిసినా పనులన్నీ కూడా తూచా తప్పకుండా పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు దేవరకొండ తూచా తప్పకుండా పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించానాని తెలిపారు. కాసారం గ్రామపంచాయతీలోఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమరావతి

ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి



స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అబిద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాయిని అమరావతి రామచంద్రారెడ్డి ఉంగరం గుర్తుపై, ఐదో వా వార్డు అభ్యర్థి ఏగమాటి నర్సిరెడ్డి గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, నిఖిల ,సాయి ప్రసన్న, ఎల్లారెడ్డి ,మహేందర్ రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం

మీ బిడ్డగా ఆశీర్వదించండి

మీ అమూల్యమైన ఓటును పుటు బాల్ గుర్తుపై వేసి గెలిపించండి

కాంగ్రెస్ పార్టీ చింత్రియాలా సర్పంచ్ అభ్యర్థి చాట్ల వెంకటయ్య.

దేవరకొండ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమం, సేవ వంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ వస్తున్న చింత్రియాలా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల వెంకటయ్య ప్రజలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ మీ అమూల్యమైన ఓటుని పుట్ బాల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి ప్రథమ కర్తవ్యం గా భావించి గ్రామం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కావాల్సిన, రావాలిసినా పనులన్నీ కూడా తూచా తప్పకుండా పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించానాని తెలిపారు. చింత్రియాలా గ్రామపంచాయతీలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో ముందుకెళు న్నానని ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు.



# నూతన సర్పంచ్ కందగట్ల రజిని సన్మానించిన వేముల వీరేశం



నార్కట్ పల్లి డిసెంబర్ 14( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం మాధవ ఏడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కందగట్ల రజిని తమ సమీప అభ్యర్థిపై 712 ఓట్ల మెజారిటీతో అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. శనివారం సాయంత్రం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నివాసంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లను, వార్డ్ మెంబర్ లను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి,లారీ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మహేంద్ర చారి, లక్ష్మణాచారి, మహేశ్వర్ రెడ్డి,పాల్గొన్నారు.

# సేవే పరమావధిగా డాకుతండా సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి కరెంటుతు రమేష్

ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే సేవ చేస్తా

సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) : నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తానని సంస్థాన్ నారాయణపురం మండలం డాకుతండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కరెంటూతు రమేష్ అన్నారు. గత వారం రోజులుగా డాకు తండా పంచాయతీ పరిధి లో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజలంతా కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా తనను పోటీకి స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టినందున తన వెంట ప్రజలు నడుస్తున్నారని రమేష్ వివరించారు. తాను నిత్యం ప్రజల మధ్య ఉంటూ లైన్స్ క్లబ్ సభ్యునిగా ప్రజలకు సేవలు చేస్తున్నానని తెలిపారు. ఆపద కాలంలో ఆదుకుంటూ అనాథలకు, పేదలకు అండగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తున్నట్లు




వివరించారు. తనను డాకు తండా సర్పంచ్ గా గెలిపిస్తే గతం లో జరగని అభివృద్ధిని గ్రామంలో అనుబంధంగా ఉన్న గిరిజన తండాలలో చేస్తానని వివరించారు. ప్రజలంతా తనకు అండగా ఉండాలని, తాను ప్రజలతోనే ఉంటూ సేవలు చేస్తానని రమేష్ నాయక్ కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే మహిళలకు నమ్మకం

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఎమ్మెల్యే పర్యటనకు భారీగా తరలివచ్చిన ప్రజలు

స్థానిక సర్పంచ్ అభ్యర్థుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**గుండాల, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు నమ్మకం అని, మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆత్మీయత మరింత స్పష్టమైందన్నారు. ఆదివారం గుండాల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. గుండాల మండలం తనకు గుండెకాయ లాంటిదని, వెనుకబడిన ఈ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గుండాల గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వేణుగోపాల స్వామి ఆలయం వద్ద రోడ్డు వెడల్పు, గుండాల నుండి నూనెగూడెం వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కింద 50 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో ఇచ్చిన చీరలు ఉపయోగం లేకుండా పోయాయని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను మహిళలందరూ గౌరవంగా ధరిస్తున్నారని చెప్పారు. మహిళా సంఘాలకే కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేస్తామని స్పష్టం చేశారు. గుండాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవనబోయిన అయిలయ్యను కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 480 ఇండ్లు పీఓటి కింద చూపిస్తున్నారని, వాటిని పీఓటి నుంచి తొలగించి ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, ద్యాప కృష్ణారెడ్డి, కోల్కొండ యాదగిరి, మోత్కూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, పొడిచేటి వెంకన్న, రామచంద్రయ్య, భాస్కర్‌తో పాటు వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపాలెం అభివృద్ధికి కొత్త దిశ

ఉస్తేల నారాయణరెడ్డి

ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

లిఫ్టుల నిర్వహణ రైతుల చేతిలోకి

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వేగం




**చింతలపాలెం డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**

గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉస్తేల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో ముమ్మర ప్రచారం లో ఉన్న ఆయనను ప్రజా జ్యోతి పలకరించింది. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 18వ ఏట నుంచే రాజకీయాల్లో కొనసాగుతున్నానని, దాదాపు 50 ఏళ్ల రాజకీయ అనుభవంతో మండల కేంద్రంగా ఉన్న చింతలపాలెం గ్రామాన్ని కొత్త దిశగా తీసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని అన్నారు. గ్రామాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ సహకారంతో తన వంతు పాత్ర పూర్తి స్థాయిలో ఉంటుందని తెలిపారు. కృష్ణ చెంత ఉన్న లిఫ్టుల నిర్వహణ సరిగా లేకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని, దీనిపై తొలి కర్తవ్యంగా రైతులతో కమిటీ ఏర్పాటు చేసి, లిఫ్టుల నిర్వహణ బాధ్యతలను రైతులకే అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. సూర్యాపేట జిల్లాలోనే అభివృద్ధి పథంలో దూసుకుపోయే గ్రామంగా చింతలపాలెం ను తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్మించబోయే ప్రభుత్వ కార్యాలయాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే, మండల కేంద్రంగా ఉన్న చింతలపాలెంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసి 24 గంటల అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. తాను గెలిస్తే మండల కాంగ్రెస్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి సహకారంతో, ముఖ్యంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న సిసి రోడ్లను ఆధునికరించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి , వీధి దీపాల ఏర్పాటు, పాడైన రోడ్ల మరమ్మతులు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మహిళల కోసం స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం చివరి ఇంటి వరకు చేరేలా బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించామని, ఆ మేనిఫెస్టోకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తానని ఉస్తేల నారాయణరెడ్డి పేర్కొన్నారు. చింతలపాలెం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో తనను గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహుమతిగా అందించాలని ఆయన భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని అభివృద్ధి%–%సంక్షేమం రెండింటిలో ముందుండే మండల కేంద్రంగా నిలబెట్టడమే తన లక్ష్యమని ఉస్తేల నారాయణరెడ్డి తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

మునుగోడు, డిసెంబర్, 14,(ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ శ్రీమతి పాలకూరి రమాదేవి భర్త పాలకురి నర్సింహ గౌడ్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కలవడం జరిగింది వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు ఈ పాలకూరి రమాదేవి భర్త పాలకూరి నర్సింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారబోయిన రవి పాల్గొని, ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం మరియు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, అరబిందో రియాలిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస రావు, రామోజు వెంకటేశ్వర్లు, బండారు మల్లేశం, నాంచారయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కే ఓటు వేయాలి

– సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే గ్రామాలకు మేలు

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

ఆదివారం చౌటుప్పల్ మండలంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా దండు మల్కాపురం, కోయ్యలగూడెం, దేవలమ్మ నాగారం, చిన్న కొండూరు, నేలపట్ల, జైకేసారం, ఎస్.లింగోటం, పంతంగి, గుండ్లబావి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల తరఫున ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పర్యటనకు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నాయకుల హామీలను నమ్మి ఓట్లు వేస్తే గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని హెచ్చరించారు. గత పాలనలో గ్రామాలకు రావాల్సిన నిధులు దారి మళ్లిపోయాయని, ప్రజల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక సదుపాయాలు, గ్రామాభివృద్ధి పనులను వేగంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ చేతుల్లోనే సురక్షితంగా ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు






## దర్శనానికి రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి గంట సమయం..

**యాదగిరిగుట్ట డిసెంబర్14(ప్రజాజ్యోతి):**

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో హైదరాబాద్ పట్టణం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో యాదగిరిగుట్టకు పైనమయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసి ముక్కులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్టకు వచ్చిన భక్తుల అలరించేందుకు టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ గణపతి నృత్యాలయం (హైదరాబాద్) వారిచే పేరిణీనృత్య ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. భక్తుల నుండి వచ్చిన ఒక్క రోజు ఆదాయం 52 లక్షలు

# ఏపీ ఆర్ జె సి గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్,ఉన్నత అధికారుల బృందం

**నాగార్జునసాగర్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

విజయపురి సౌత్ లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే,రామకృష్ణారావు పాల్గొన్నారు,నాగార్జునసాగర్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి




చెందిన ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొనే నిమిత్తం నాగార్జున సాగర్ వెళుతూ మార్గ మధ్యంలో నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చారు,నల్గొండకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావుకు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధరణ పరిశీలకురాలు,ఐఏఎస్ అధికారి కోర్రా లక్ష్మి,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండి,ఐ ఏ ఎస్ అధికారి భవేష్ మిశ్రా,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,పలువురు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు,గతంలో తాను నల్గొండ జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్,తదితరులు ఉన్నారు.



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించండి

– దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్

చౌటుప్పల్, డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి ) ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ ఓటర్లను కోరారు. ఆదివారం గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను నేరుగా కలుసుకుని ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్బు సంపాదించుకోవాలనే ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి రాలేదని, దేవలమ్మ నాగారం అభివృద్ధి కోసమే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉపసర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో గ్రామాభివృద్ధి పనులు చేపడతానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, నిస్వార్థంగా గ్రామ సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను పోటీలో ఉన్నానని తెలిపారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



# రొట్టెలు చేస్తూ.. ఓట్లు అడుగుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) : ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని సంస్థాన్ నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రజలను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒక ఇంటి కి ప్రచారానికి వెళ్లి రొట్టెలు చేశారు. ప్రజలతో కలిసి వారి పనులలో సహాయం చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. అయ్యప్ప స్వాముల పూజ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవుళ్లను దర్శనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీల నాయ కులు కార్యకర్తలు వెంట రాగా విస్తృత ప్రచారం నిర్వహించారు.



# నాగార్జునసాగర్ లో ప్రముఖుల సందడి

## చీఫ్ సెక్రటరీ, హైకోర్టు న్యాయమూర్తి లతో పాటు పలువురు ఐఏఎస్ ఐపీఎస్ ఉన్నత అధికారులు

## బుద్ధవనం సందర్శించిన రిటైర్డ్ డిజిపి

నాగర్జునసాగర్,డిసెంబర్ 14 ప్రజా జ్యోతి







నాగార్జునసాగర్ లో రెండు రోజులుగా ప్రముఖుల సందడి నెలకొంది. నాగార్జునసాగర్ ఆంధ్ర ప్రాంతంలోని ఏ పీ ఆర్ జె సి లో శని,ఆదివారాలలో కళాశాల సర్వోత్సవాలు నిర్వహించారు. ఈ కళాశాలలో 1975 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరైనారు. దీంతో సాగర్లోని ఆంధ్ర ప్రాంతం,తెలంగాణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు గెస్ట్ హౌసులు అతిథులతో నిండిపోయాయి. ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వారందరూ ఈ కళాశాల స్వర్ణోత్సవాలకు హాజరు కావడంతో నాగార్జునసాగర్ లో ఉన్నత స్థాయి అధికారుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం నాగార్జునసాగర్ కు చేరుకొని ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం హిల్ కాలనీలోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు గడిపారు. సాగర్ కి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి,రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి కళాశాల సర్వోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాగర్లోని బుద్ధవనాన్ని తన క్లాస్మేట్స్ తో కలిసి సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను తెలియజేసి బుద్ధ వనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు. వీరితోపాటు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్,అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్,జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,పెద్దవూర రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచ్ రత్నావత్ ప్రమీలిక నాగరాజు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):

ఎంజీ నగర్ తండా అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ రత్నావతి ప్రమీల నాగరాజు అన్నారు. ఎంజీ నగర్ తండా పంచాయతీ ఎన్నికల్లో సమీప అభ్యర్థి పై 64 ఓట్ల మెజారిటీతో తమను ఆశీర్వదించి తమతో పాటు నాలుగు వార్డులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజీఆర్ నగర్ తండా బొడ్రాయి,గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు,సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,నూతన కమ్యూనిటీ హాల్,వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని 21 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు చేపట్టిన భద్రతా చర్యలతో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 26,921 ఓటర్లకు గాను 25,037 మంది ఓటు వేశారు. దంతూర్ గ్రామపంచాయతీలో 95.47 శాతం పోలింగ్తో అత్యధికంగా నమోదుకాగా, శివారెడ్డిగూడెంలో 85.76 శాతం పోలింగ్తో అత్యల్పంగా నమోదైంది. భీమనపల్లి గ్రామాల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు



కప్రాయపల్లి రాగిరు నర్మద సత్యనారాయణ (బీఆర్ఎస్), గౌస్ కొండ మునుకుంట్ల నరేష్ గౌడ్ (కాంగ్రెస్), జగత్ పల్లి ఇటమోని గీతా మహేష్ యాదవ్ (కాంగ్రెస్), మెహర్ నగర్ చిలువేరు లక్ష్మయ్య (బీఆర్ఎస్), పెద్దగూడెం పక్కీరు లతా నర్సిరెడ్డి, అంతమ్మగూడెం గుమ్మి జంగారెడ్డి (కాంగ్రెస్), దంతూర్ గోరుగంటి సువర్ణ రవీందర్, ధర్మారెడ్డిపల్లి సామ రవీందర్ రెడ్డి, వంకమామిడి మచ్చ శ్రీనివాస్, రామలింగంపల్లి, మండల రైనమ్మ (బీఆర్ఎస్), పెద్దరావులపల్లి



మోటే బాలకృష్ణ (కాంగ్రెస్), ఇంద్రియాల ధీరావత్ వెంకటేష్ నాయక్ (బీఆర్ఎస్), జలాల్ పూర్, శాపక లింగస్వామి (బీఆర్ఎస్), దేశముఖి దుర్గం జంగయ్య (స్వతంత్ర), కనుముక్కుల చుక్క శోభ శంకర్ (కాంగ్రెస్), జుబ్లాక్ పల్లి ఆర్ల కావ్య వెంకటేష్, ధోతిగూడెం యాట జంగయ్య (స్వతంత్ర), పిలయపల్లి పెరుమాండ్ల లక్ష్మీ (కాంగ్రెస్), జూలూర్ కాసుల అంజయ్య (కాంగ్రెస్) విజయం సాధించారు.

# గ్రామ అభివృద్ధి కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి

సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్, డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి ):

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేవలమ్మ నాగారం గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తానన్నారు. డిసెంబర్ 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# ఉత్కంఠ పోరులో విద్యార్థిని గెలుపు

మిర్యాలగూడ, డిసెంబర్ 14,( ప్రజాజ్యోతి ): నియోజకవర్గంలోని దామరచర్ల మండల కేంద్రంలో స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఉత్కంఠ పోటీలో రాజకీయ దిగ్గజ నాయకులపై విద్యార్థిని బంటు రేణుక సిరి 82 ఓట్ల మెజారిటీతో విజయ బావుటా ఎగరవేసింది. దామరచర్ల స్థానానికి మహిళ రిజర్వేషన్ రావటంతో ఎక్కడో హైదరాబాద్ ప్రాంతంలో చదువుకుంటున్న రేణుక సిరి సొంత ఊరును అభివృద్ధి చేస్తానంటూ, తండ్రి ప్రోత్సాహం, బాబాయ్ సహకారంతో రాజకీయాల్లోకి చిరుప్రాయంలోనే అడుగు పెట్టింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటికీ, కాంగ్రెస్ నుండి రెబల్ అభ్యర్థిగా మరొకరు పోటీ చేశారు. బిఆర్ఎస్ నుండి సీనియర్ నాయకులు సోము నరసమ్మ ను బరిలో దింపారు. అయినప్పటికీ ఇంటింటి ప్రచారంతో గ్రామ ఓటర్లను ఆకట్టుకుని గట్టి ఉత్కంఠ పోటీ నడుమ స్వల్ప మెజారిటీతో విజయం సాధించింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తానని బంటు రేణుక సిరి అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం

మీ బిడ్డగా ఆశీర్వదించండి

మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

బిఆర్ఎస్ అజ్మాపురం సర్పంచ్ పోస్ట్ గ్రాడ్యుయేట్

బిఏ.బిఈడి అభ్యర్థి నీలకంఠం యాదమ్మ - యాదయ్య



దేవరకొండ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమం, సేవ వంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ వస్తున్న అజ్మాపురం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నీలకంఠం యాదమ్మ -యాదయ్య ప్రజలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ మీ అమూల్యమైన ఓటు ను బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి ప్రథమ కర్తవ్యం గా భావించి గ్రామం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కావాల్సిన, రావాలిసినా పనులన్నీ కూడా తూచా తప్పకుండా పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించానాని తెలిపారు. అజ్మాపురం గ్రామపంచాయతీలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో ముందుకెళ్తున్నానని ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు.

# ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి.రెండవ విడతలో భాగంగా జిల్లాలోని ఎనిమిది మండలాలలో జరిగిన ఎన్నికల్లో 89.55 శాతం పోలింగ్ నమోదయింది.జిల్లాలో రెండో విడతలో 181 గ్రామపంచాయతీలు, 1628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.ఇందులో 23 సర్పంచులు,339 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 158 సర్పంచులు,1287 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.జిల్లాలో ఉదయం 9 గంటల వరకు 25.18శాతం,11 గంటల వరకు 60.07 శాతం,ఒంటి గంట వరకు 86.78 శాతం నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు.ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు.ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తంగా 89.55 శాతం పోలింగ్ నమోదు అయింది. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన అనంతగిరి మండలంలో 91.02శాతం, చిలుకూరు మండలంలో 88.99 శాతం, చివ్వెంల మండలంలో 91.99శాతం,కోదాడ మండలంలో 89.04శాతం, మోతె మండలంలో 86.90శాతం, మునగాల మండలంలో 88.78శాతం, నడిగూడెం మండలంలో 89.20 శాతం, పెన్ పహాడ్ మండలంలో 90.95శాతం పోలింగ్ నమోదైంది.

# హత్యా రాజకీయాలు ఇంకెంత కాలం

నూతనకల్ మండలంలో కేటీఆర్ పర్యటన

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటాం

మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం..

మృతుని కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం..

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

**నూతనకల్.. డిసెంబర్ 14 ప్రజా జ్యోతి:**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం, నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామంలో దారుణ సంఘటనలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పల మల్లయ్య హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ మేరకు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.. ఉప్పుల మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవధిలోనే హత్యా రాజకీయాలను మొదలుపెట్టి ప్రజలను ఆగం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేసింది లేదని విరుచుకు పడ్డారు.. ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పరిపాలన కాలంలో ఎలాంటి అత్యా రాజకీయాలకు తావు లేకుండా పరిపాలనను శుభప్రదంగా నడిపించడం జరిగిందని గుర్తు చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో హత్య రాజకీయాలను మొదలుపెట్టిందని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటినుండి అయినా సరియైన పాలనను అందించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా ఉద్యోగం ఇప్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఏ కార్యకర్త కూడా భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గుండాలు ఎన్ని అరాచకాలు సృష్టించినా, ఎన్ని ఎత్తులు వేసినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం హర్షనీయమన్నారు. గెలుపొందిన సర్పంచులకు, వార్డు సభ్యులకు, స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన అభ్యర్థులకు శుభాభినందనలు తెలియజేశారు. రానున్న రోజులలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.. ప్రజలు కోరుకున్న పరిపాలన అందించడం తథ్యమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, గుండాలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టినా ఓపిక, సహనంతో, సంయమనం పాటిస్తూ ముందుకు వెళ్లేలా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి, నరసింహారెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, దయాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, గాజుల తిరుమలరావు, జక్కి పరమేష్, పెద్దింటి మధు, చురకంటి మధు, గాడ్గుల లింగరాజు, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, జటంగి కృష్ణ, గుగులోతు కోటేష్, మహేశ్వరం మల్లికార్జున్, మందడి సోమిరెడ్డి, ఉప్పుల వీరుయాదవ్, నర్సింగ్ నాయక్, సురేందర్ నాయక్, నాగు నాయక్, కప్పల రామ్మూర్తి, పసునూటి అయోధ్య, మున్న లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆస్ట్రేలియాలోని ఓ బీచ్‌లో కాల్పులు.. 10 మంది మృతి

**సిడ్నీ:**

ఆస్ట్రేలియాలో కాల్పులు కలకలం సృష్టించాయి. సిడ్నీలోని బాండీ బిచ్‌లో ముసుగు ధరించిన దుండగులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. బీచ్‌లో జరుగుతున్న ఓ ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకొని దుండగులు ఒక్కసారిగా తుపాకులతో ఫైరింగ్ చేశారు. ఈ దుర్ఘటనలో పది మందికి పైగా పర్యాటకులు మృతి చెందారు. కాల్పులకు భయపడి పర్యాటకులు పరుగులు తీశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. ఓ దుండగుడిని హతమార్చారు. మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.బీచ్‌లోకి పర్యాటకులను నిషేధించారు. ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లొద్దంటూ న్యూ సౌత్ వేల్స్ పోలీసులు సోషల్‌మీడియా ద్వారా తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని.. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. కాల్పుల్లో గాయపడిన వారిని హెలికాప్టర్లు, 30 అంబులెన్సుల్లో ఆస్పత్రకి తరలించారు. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# రెండోసారి తప్పని సరిగా అధికారంలోకి వస్తాం : మహేష్ గౌడ్

**హైదరాబాద్:**

కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ సిఎం రేవంత్ రెడ్డి,అధిష్టానం చూసుకుంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొన్ని వివరాలడిగారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ కు ఆకర్షణ కాబోతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని విమర్శించారు. భవిష్యత్తు ఉంటే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎందుకు బయటకు వస్తారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణలో మాజీ సిఎం కెసిఆర్ కు ఉన్న చరిష్మా ప్రత్యేకమైనదని, పార్టీ నడపడం కెసిఆర్ తప్ప ఎవరితో సాధ్యం కాదని కొనియాడారు. తొలి దశ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో గెలిచిందని, బిఆర్ఎస్ పెద్దగా సాధించింది ఏమీ లేదని అన్నారు. రెండోసారి తప్పనిసరిగా అధికారంలోకి వస్తామని తెలియజేశారు. తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రజలు పూర్తి స్థాయిలో సంతోషంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

**హైదరాబాద్:**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది.ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. “బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది” అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ప్రస్తుతం నితిన్ నబీన్ బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్య తలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థా గత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటి వరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

# ఓటెత్తిన పల్లెజనం

## -ప్రశాంతంగా రెండో విడత ..పంచాయతీ ఎన్నికలు

**నిడమానూరు,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికలకు పల్లెజనం ఓట్లతో పోటెత్తారు. ఎన్నికల జాతరలో ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యానికి ప్రతీ కలుగా నిలిచారు. ట్రాక్టర్లు కట్టుకొని మరీ తరలివచ్చి బాధ్యతగా ఓటేసి స్ఫూర్తిని చాటారు. ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రజలు తండోపతండాలుగా తర లివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. కౌంటింగ్ రాత్రి వరకు జరిగింది. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పోలింగ్ కేంద్రాలను నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని 88.9శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. మండలంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు ఆదివారం మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలు 256 వార్డులు ఉండగా 36 వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 220 వార్డులు 29 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి 29 గ్రామపంచాయతీలకు 83 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు, మండల కేంద్రం నిడమనూరు సర్పంచ్ గా ఎర్రబెల్లి- ఐతగోని మధు (కాంగ్రెస్ రెబల్), మారుపాక చిత్రం సంతోష్ కుమార్ (కాంగ్రెస్), బంటువారి గూడెం గుండెబోయిన రజిత (కాంగ్రెస్), వెంకటాపురం -సింగం రామలింగయ్య (కాంగ్రెస్ రెబల్) ,యర్రగూడెం -లింగంపల్లి రవి (కాంగ్రెస్), ఊట్కూర్ .కే.వసుమతి(బిఆర్ఎస్), సూరేపల్లి కొండెటి సుగుణ, (కాంగ్రెస్ రెబల్),నందికొండ వారిగూడెం- తెరపాటి శంకరయ్య (కాంగ్రెస్ రెబల్),గుంటిపల్లి- రూపని పుష్పలత(కాంగ్రెస్), వేంపాడు- బుర్రి స్వాతి (కాంగ్రెస్), వెంగన్నగూడెం- సలాది నాగమణి (కాంగ్రెస్ రెబల్) , బొక్క మంతలపాడు- ధర్మారపు వెంకన్న (కాంగ్రెస్), ముకుందాపురం- సలికంటి పద్మసత్యం (కాంగ్రెస్), తుమ్మడం- బుర్రి వెంకన్న(కాంగ్రెస్), నారమ్మగూడెం -బైరెడ్డి వల్లభ్ రెడ్డి (కాంగ్రెస్ రెబల్), ఇండ్ల కోటయ్య గూడెం- పోకల కృష్ణయ్య(కాంగ్రెస్ రెబల్), వడ్డెర గూడెం- గోగుల మణి (కాంగ్రెస్), పార్వతీపురం- అంకతి రజిత (కాంగ్రెస్), వల్లభాపురం- బొమ్మన బోయిన సత్యనారాయణ (కాంగ్రెస్) సూరేపల్లి, రాజన్నగూడెంపాక లింగయ్య, శాఖ పురం- చేకూరి సూర్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి), బంకాపురం- ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు (రెబల్ కాంగ్రెస్) వెనిగండ్ల- ఒట్టే లింగమ్మ (బిఆర్ఎస్), ముప్పారం- ఆలంపల్లి రోజా కృష్ణ (కాంగ్రెస్), గుంటుక గూడెం - గుడిగోపు సుగుణ లోహిత్ రెడ్డి (కాంగ్రెస్) సోమవారి గూడెం- చెరక సంధ్య (కాంగ్రెస్), రేగులగడ్డ- గుణావత్ కీషోర్ నాయక్, మార్ల గడ్డ క్యాంప్- ముత్యాల రాంబాబు(బిజెపి), ప్రత్యర్థులపై విజయం సాధించారు. అత్యధిక సీటును కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులపై కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలవడం కోస మెరుపు..

